విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 18 సెప్టెంబరు 2024 8 పేజీలు

ఆటో డ్రైవర్లకు రక్షణ కల్పించాలి

- మినిమం సర్వీస్ చార్జీలు రూ.60 పెంచాలి
- ఏఐటీయూసీ జిల్లా నేతలు తాటిపాక మధు, కె.రాంబాబు డిమాండ్

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : ఆన్‌లైన్ ఆటో డ్రైవర్లకు(రాపిడ్, ఉబర్, ఓలా) రక్షణ కల్పించాలని, వారికి మినిమం సర్వీస్ చార్జీలు రూ.60 పెంచాలని ఏఐటీయూసీ జిల్లా నేతలు తాటిపాక మధు, కె రాంబాబు డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక అంబళ్ల సూర్యరావు భవన్లో ది రాజమండ్రి ఆన్‌లైన్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం కె.రామచంద్రరావు అధ్యక్షతన ▶మిగతా 2లో..

చెత్త రహిత భారత్ నిర్మాణ లక్ష్యం

మంత్రి భూపతి రాజు శ్రీనివాస్‌వర్మ

విశాలాంధ్ర-భీమవరం: చెత్త రహిత భారతదేశం నిర్మాణం లక్ష్యంగా అందరూ భాగస్వాములు కావాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన "స్వచ్ఛతాహి సేవా" ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. తొలుత వివిధ పాఠ శాలలు, కళాశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొని, ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద రైల్వే అండర్ పాస్ పక్క రోడ్డులో చీపుర్లు చేతబట్టి చెత్తను శుభ్రం చేసి, డస్ట్ బిన్స్‌లో వేసారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతాహి సేవా పేరిట కార్యక్రమా లను నిర్వహిస్తోందన్నారు. చెత్త రహిత భారతదేశం నిర్మాణం లక్ష్యంగా అందరూ భాగస్వాములు కావాలన్నారు.

కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సమాజం పరిశు భ్రంగా ఉంటేనే అభివృద్ధి, ఆరోగ్యం సాధ్యమన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజ నేయులు మాట్లాడుతూ అపరిశుభ్రత కారణంగా భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలుగుతుందని, రోగాలు ప్రబలుతాయని అన్నారు. ఉండి శాసనసభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మరుగు దొడ్ల కార్యక్రమం తలమానికంగా నిలిచిందన్నారు. ప్రజలలో అవగాహన ▶మిగతా 2లో..

పేదలకు ఆవాస్‌యోజన వరం

లబ్ధిదారులకు ఇళ్ళ తాళాలు అందజేసిన కలెక్టర్

విశాలాంధ్ర -ఏలూరు: ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుంచి పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లాలోని గృహనిర్మాణ శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొని వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా (2023-24) సంవత్సరానికి 6 నెలలు ముందు ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసిన ప్రధాన మంత్రి అవాస్ యోజన

పథకం ద్వారా లబ్ధిదారులైన ఏలూరు అర్బన్‌కు చెందిన పిల్లిబోయిన అనసూయ, తాడి కుమారిలకు కలెక్టర్ ఇంటి తాళాలు అందజేశారు. అర్హతగల లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌ఛార్జి పిడి ఎ. శ్రీనివాసరావు, టిడ్కో ఇఇ స్వామినాయుడు, హౌసింగ్ డిఇ జి. రామకృష్ణ, హౌసింగ్ మేనేజరు ఎండి షరీఫ్, జిల్లాలోని హౌసింగ్ ఇఇ లు, డిఇలు, ఎఇలు, హౌసింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సీపీఐ విరాళం

విశాలాంధ్ర -భీమవరం/ అమలాపురం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం భీమవరం, తాడేపల్లిగూడెం, గణపవరం, ఐ.భీమవరం లలో సీపీఐ సేకరించిన వరద సహాయక నిధి రూ. 50,000ను ఏలూరు స్ఫూర్తి భవన్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావుకు సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మంగళవారం అందచేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య, పశ్చిమగోదావరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు మండల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా రూ.25 వేలు

విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీపీఐ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ▶మిగతా 2లో

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు బీమా

కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలలో నివాసం ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు, అనాథలకు సంబంధించి ప్రమాదాలు సంభవించిన మొదటి గోల్డెన్ అవర్‌లో ఆరోగ్య భీమా కవరేజ్‌కు ఒక మంచి పాలసీ, అతి తక్కువ ప్రీమియంతో అమల్లోకి రావడం పై వివిధ బీమా కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహించి ఆరోగ్య బీమా

రూపకల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సుమారుగా 7,395 మంది ఉన్నారని, వీరిలో ప్రీమెట్రిక్ విద్యార్థులు 2,145 ,పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు 819 మంది, పాఠశాల కళాశాలల వసతి గృహాలలో 3,723 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వీరందరికీ మొదటి గోల్డెన్ అవర్లో ఆరోగ్య బీమా కవరేజ్ కొరకు ఇన్సూరెన్స్ రెగ్యు లేటరీ అథారిటీ అండ్ డెవల ప్మెంట్ ఏజెన్సీ నిబంధ నలకు అనుగుణంగా ఒక మంచి ఆరోగ్య భీమా పాలసీని డిజైన్ చేసేం దుకై ఈ నెల 20వతేదీన మరోసారి సమావేశం అవడానికి నిర్ణ యించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం వర్మ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున నవీన్ చక్రవర్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున వెంకటేశ్వరరావు ఐసిఐసి తరపున రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి కృషి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీఆర్వో డాక్టర్ డి. తిప్పేనాయక్, డీఆర్డీఏ పీడీ కె. శ్రీరమణి, సీపీవో పి. త్రినాథ్, జెడ్పీ సీఈవో వి.నారాయణ మూర్తిలతో కలిసి ▶మిగతా 2లో

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-భీమవరం: ఈనెల 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని 2023-24కు ప్రకటించిన వివిధ అవార్డులకు అర్హులైన పర్యాటక సంబంధిత రంగాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా పర్యాటక శాఖ అధికారి కె.ఎస్. ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి ఏటా మాదిరిగానే మొత్తం 38 విభాగాల నుండి 41 పర్యాటక సంబంధిత రంగాల అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులను ఏపీ టూరిజం వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని, పూర్తి చేసిన వాటిని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడలో ఈనెల 22వ తేదీ లోపు అందజేయాలని కోరారు. దీనికి సంబంధించి మరిన్ని వివరముల కొరకు 6309942024 ఫోన్ నెంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలని గణపవరం సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.తులసి అన్నారు. మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమాన్ని గణపవరం -7 అంగన్వాడీ కేంద్రంలో కాంప్లిమెంటరీ ఫీడింగ్ అనగా 7 నెలలనుండి 3 సంవత్సరాలు పిల్లలు కు

మంచి పౌష్టికాహారం, ప్రోటీన్స్, ఫ్యాట్స్, నీరు, అన్ని సమ పాళ్లలో అందించడం వలన పిల్లలు ఆరోగ్యం గా ఉంటారని, తల్లులు పరిశుభ్రత పాటించడం వలన పిల్లలు జబ్బు పడరని తద్వారా పెరుగుదల మెరుగుగా ఉంటుందని తులసి అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ, బాలింతలు, మూడు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు, ఏఎన్ఎం అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

నేత్ర సమస్యలపై సెమినార్

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు మాంటిస్సోరి జూనియర్ కాలేజ్ లో, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు నేత్ర సమస్యలపై డాక్టర్ వెంకట రమణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. విద్యార్థులకు నేత్ర సమస్యలపై సంపూర్ణ అవగాహన కల్పించే

నిమిత్తం ప్రత్యేక సెమినార్ నిర్వహించినట్లు పాలకొల్లు మాంటిస్సోరి జూనియర్ కాలేజ్ లో, కళాశాల డైరెక్టర్ కేవీ కృష్ణవర్మ తెలిపారు. ఈ సెమినార్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన నేత్ర నిపుణుడు, వరల్డ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వెంకట రమణ హాజరై విద్యార్థులకు నేత్ర సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు చాలా సమయం కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు వంటి పరికరాలతో గడిపే సందర్భాల్లో వారు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వెంకట రమణను సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎ. కీర్తన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమడోలులో విశ్వకర్మ జయంతోత్సవాలు

విశాలాంధ్ర - భీమడోలు : విశ్వాన్ని నిర్మించినవాడు విశ్వకర్మ అని వేదాలు చెబుతున్నాయని, విశ్వకర్మ జయంతోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా వైభవంగా జరుగుతాయని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం పెద్దలు అన్నారు. మంగళవారం శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతోత్సవాలు భీమడోలు మండలంలో వైభవంగా జరిగాయి. వేడుకలలో భాగంగా మండల కేంద్రమైన భీమడోలు జంక్షన్

లో స్థానిక కాట్రగడ్డ కల్యాణవేదిక ఆవరణలో శ్రీవిశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం భీమడోలు శాఖ ఆధ్వర్యంలో శ్రీవిశ్వకర్మ జెండాఆవిష్కరణ, పుణ్యావచనము, అంకురార్పణ, శ్రీగాయత్రీ విశ్వకర్మ పూజ, విశ్వకర్మ యజ్ఞము, శాంతిహోమం, పూర్ణాహుతి, మంత్రపుష్పంతో పలురకాలైన ప్రత్యేక పూజలు, యజ్ఞయాగాలను అర్చకులు వింజవరపు సతీష్ శర్మ, ధనుంజయచారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిపించారు. కార్యక్రమాన్ని భీమడోలు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ అధ్యక్షులు చల్లగాలి వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు గాళ్ల సీతారామచంద్ర రాజారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కాట్రగడ్డ బెనర్జీ, వైసీపీ భీమడోలు మండల అధ్యక్షులు రావిపాటి సత్యశ్రీనివాస్, సంఘపెద్దలు కంచారపు తిరుమల సంఘయ్యవారి, ముల్లేటి అప్పలాచారి, యర్రంశెట్టి ఏడుకొండలు, తాతోళ్ల వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం

సందర్భంగా మండలంలో బయ్యనగూడెం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు, బిజెపి నాయకులు నరేష్ ఆధ్వర్యంలో మిఠాయిలను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కటిక రాధాకృష్ణ, ఆరేటి ఏసు, శ్రీను, సూర్యనారాయణ, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పారేపల్లి లక్ష్మి, నాగేంద్ర, దుర్గారావు, మధు వంశీ తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గణపవరం మండలంలోని జల్లి కొమ్మర గ్రామంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ మద్దాల శివ శంకర్ ఇంటి వద్ద ఎన్డీఏ కూటమి నాయకుల

తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గణపవరం మండల అధ్యక్షులు కొయ్యల వెంకట సుబ్బారావు, ఆదపరెడ్డి సీతయ్య జల్లి కొమ్మర గ్రామ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పరిష్కారానికి కృషి

(1వ పేజీ తరువాయి)

ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

రెవిన్యూ, పింఛన్ల మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన 174 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంబంధించి అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ విరాళం

(1వ పేజీ తరువాయి)

నుండి రూ.25 వేలు సేకరించి మంగళవారం ఏలూరులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శి, ముప్పాళ్ళ నాగేశ్వరరావుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ సీపీఐ కోనసీమ అంబేద్కర్ జిల్లా కార్యదర్శి కే సత్తిబాబు ఆధ్వర్యంలో సహాయ కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్, రాము, రామకృష్ణ, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు నిధుల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం వరద విపత్తు నివారణకు, ప్రజలను ఆదుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ, కమ్యూనిస్టు పార్టీ,అనుబంధ ప్రజా సంఘాల వారు గత 12 రోజులుగా వరద బాధితుల సహాయార్థం నిధుల సేకరణలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

నిర్మాణ లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

ఏర్పరిచి మంచి వాతావరణం ప్రభుత్వం కల్పించాలని, తదుపరి ప్రజలు దాని ప్రజలు అనుసరిస్తారు అన్నారు. జిల్లాలోని చాలా ప్రదేశాల్లో సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేసిన అనంతరం వ్యర్థాలను పంట పొలాల్లోనికి వదులుతున్నారని, దీనికి విధి విధానాల రూపొందించి వెంటనే కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభ ముఖంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డి.ఎస్.పి జయసూర్య, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రరెడ్డి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి డాక్టర్ కె సి హెచ్ అప్పారావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి. నాగేశ్వరరావు, తహసీల్దార్ రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలి

(1వ పేజీ తరువాయి)

జరిగింది. మధు మాట్లాడుతూ ఆన్‌లైన్ డ్రైవర్లందరూ యూనియన్ ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు. కార్మిక హక్కుల కోసం వారి న్యాయమైన సమస్యల కోసం ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందన్నారు. రైల్వే స్టేషన్, ఆర్టీసి కాంప్లెక్స్, డి మార్ట్ తదితర బిజీగా ఉన్న ప్రాంతాల్లో ఆన్లైన్ డ్రైవర్లకు పాయింట్లు ఏర్పాటు చేయాలని మధు డిమాండ్ చేశారు కొన్ని ప్రాంతాల్లో స్థానిక ఆటో వారు ఆన్లైన్ డ్రైవర్ పై ఘర్షణలకు దిగుతున్నారని ఇది మంచి పరిణామం కాదని ఆయన అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు మాట్లాడుతూ యూనియన్లు ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని, యూనియన్లను కాపాడుకోవాల్సిన అవసరం మీకు ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఏఐటీయూసీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వి. కొండలరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆన్లైన్ ఆటో డ్రైవర్ అందరూ ఐక్యంగా ఉండాలని మీ సమస్యలపై పోరాడాలని దానికి ఏఐటీయూసి సంపూర్ణ సహకారం అందిస్తుందని కొండలరావు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ది రాజమండ్రి ఆన్లైన్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తాటిపాక మధు, అధ్యక్షులుగా కే రామచంద్రరావు, ఉపాధ్యక్షులుగా ఆర్.రవి, జనరల్ సెక్రెటరీగా ఎన్. శివ, జాయింట్ సెక్రెటరీగా ఆర్. సురేష్ తో పాటు మరో పదకొండు మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సైమన్ పీటర్, కె విజయ్, టి సంతోష్ కుమార్, గణేష్, ఎల్. సాయికృష్ణ తదితరులు ఉన్నారు

విద్యార్థులకు మాత్రల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : నులి పురుగుల వలన ఆరోగ్యం క్షీణిస్తుందని, బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బయ్యనగూడెం జిల్లా పరిషత్

హైస్కూల్ వద్ద విద్యార్థులకు మంగళవారం ఆల్బెడ్ జోల్ మాత్రల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో ఉండే నులిపురుగుల నిర్మూలనకై, ఆల్బెడ్ జోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి పార్టీల నాయకులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర -భీమవరం: వేగేశ్న శ్రీరామరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వేగేశ్న కృష్ణంరాజు లెప్రసీ కాలనీలోని 126 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు రగ్గులు పంపిణీ

చేశారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ శ్రీరామరాజు మరణించి 5 ఏళ్లు గడించిందని, గతించిన వారి పేరిట వారి తల్లిదండ్రులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్న 600 మంది విద్యార్థులకు బిస్కెట్స్ ప్యాకెట్లు అందించారని తెలిపారు. కార్యక్రమంలో కుష్టు వ్యాధి కాలనీ అధ్యక్షులు వీర్రాజు, కృష్ణంరాజు కుటుంబ సభ్యులు వేగేశ్న రవి పాల్గొన్నారు.

వరద బాధితులకు త్రివిధ విద్యార్థుల సాయం

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: త్రివిధ పాఠశాల నూజివీడు విద్యార్థులు వరద బాధితులకు సాయం అందించి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ నెల మొదటి వారంలో

సంభవించిన వరదల్లో సర్వం కోల్పోయిన నూజివీడు పట్టణానికి చెందిన 25 కుటుంబాలకు త్రివిధ పాఠశాల చిన్నారులు 87 వేల రూపాయలు విలువచేసే వంట సామాగ్రి, దుప్పట్లు, దిండ్లు అందజేశారు. సమాజం పట్ల చిన్నారులకు ఉన్న బాధ్యతను పాఠశాల ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు కొనియాడారు.

సామూహిక చెత్త సేకరణ విజయవంతం

విశాలాంధ్ర - గణపవరం: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గణపవరం సరిపల్లె గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవహారం, సామూహిక చెత్త సేకరణ కార్యక్రమం

చేయడం జరిగింది. కార్యక్రమంలో గణపవరం గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, సరిపల్లె గ్రామ సర్పంచ్ చనుమూరు లక్ష్మీ భవాని, కుసంపూడి సురేంద్ర కుమార్ రాజు, తోట శ్రీను, చనుమూరు శివ, బాలుర హై స్కూల్ హెచ్ఎం బాల భాస్కర్ రావు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు దార్ల శివరాం ప్రసాద్, దైవాల ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, విద్యార్థులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

విశాలాంధ్ర - కలిదిండి :మానవులు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచి పేటేటి స్వర్ణకుమారి తెలిపారు. మంగళ వారం మండలంలోని కాళ్ల పాలెం గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్ర మంలో పాల్గొన్న

ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 17 నుంచి అక్టోబర్ 1 వరకు జరుగు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు ప్లే కార్డులు చేపట్టి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయ రాదు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి, మొక్కలను నాటండి పర్యావరణాన్ని పరిరక్షించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. తొలుత సర్పంచి ఈ కార్యక్రమంలో వీఆర్వో శేఖర్, ఏఎన్ఎం స్పందన, ఎం ఎల్ హెచ్ పి సిహెచ్.ఓ జ్యోతి, మహిళా పోలీస్ యర్రం శెట్టి పావని, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, పేటేటి. కనకలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈవోపీఆర్డి సతీష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛతాహి సేవా

కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయాల సిబ్బందితో, విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, కార్యాలయ ఆవరణలో ఉన్న పరిసరాలను పరిశుభ్రపరిచారు.

భీమడోలులో : గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన భారతం నేడు ఎన్డీఏ ప్రభుత్వంతో సాకరమవుతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం భీమడోలు

మండలం గుండుగొలను గ్రామంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక స్థానిక డి. యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద ఆఫీస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్ ఆ పైన ఉత్తీర్ణులైన వారు 15 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. చివరి తేదీ ఈనెల 25 .వివరాలకు 9493482414 నెంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర -భీమవరం: వారాహి విజన్ కేర్ అధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ నగర్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిం చారు. టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు మాతా సురేష్ బాబు సౌజన్యంతో

నిర్వహించిన వైద్య శిబిరంలో వంద మందికి కంటి పరీక్షలు చేసి మందులు, కళ్లజోళ్లు అందచేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి ప్రతినిధులు ఉయ్యూరి చిరంజీవి, టిడిపి నాయకులు మైలబత్తుల ఐజాక్ బాబు, అంగర వెంకటేశ్వరరావు, జాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

విశాలాంధ్ర ప్రతినిధి ఏలూరు: విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరులోని సర్ సీఆర్ఆర్ కాలేజ్ ఆడిటోరియంలో కళాశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పూర్వ విద్యార్థుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సిఆర్ఆర్ విద్యాసంస్థల కార్యదర్శి ఎంబీవీఎస్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి, కార్యదర్శి ఎంబీవీఎస్ ప్రసాద్‌లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున నగదు ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లా డుతూ లక్ష్యసాధన దిశగా విద్యార్థులు కృషిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచించారు. తాను సీఆర్ఆర్ పూర్వవిద్యార్థినైనందుకు గర్వపడు తున్నా నన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యాసంస్థల కార్యదర్శి ఎంబీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ సీఆర్ఆర్ విద్యాసంస్థలు సాధించిన విజయాలను వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, డిగ్రీ కళశాల ప్రిన్సిపల్ కెవి రామరాజు, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంవీ కృష్ణారావు, కార్యదర్శి వెన్నవల్లి సత్యనారాయణ, కోశాధికారి కాకరాల వేణుబాబు, జీపీ రావు, వి. మురళీమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వచ్ఛత మన అందరి బాధ్యత

-పారిశుధ్య కార్మికులు రియల్ హీరోలు
-దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

విశాలాంధ్ర-దెందులూరు : గ్రామాలను స్వచ్ఛతగా ఉంచడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం దెందులూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామంలోని ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు స్వచ్ఛత ఆవశ్యకతను స్వయంగా వివరించారు. చెత్త సేకరణలో తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసేలా చెత్త సేకరణ డబ్బాలను ప్రజలకు అందచేసారు. స్థానిక సచివాలయం- 1,2 లతో పాటు గ్రామంలోని రైతు సేవా కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయం సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ స్వరాజ్యం కోసం ఎంతో కృషి చేసిన మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేది వరకు దెందులూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు),పార్టీ నాయకులు మోతుకూరి నాని, పెనుబొయిన మహేష్,బొడ్డేటి మోహన్, ఎమ్మార్వో సుమతీ, ఎంపిడిఓ శ్రీలత సహ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలతో రక్తహీనత దూరం

విశాలాంధ్ర-భీమవరం: నులిపురుగుల మాత్రలు వేసుకుని రక్తహీనతకు దూరం కావాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో చినరంగనిపాలెం మున్సిపల్ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా నులిపురుగుల మాత్రలను వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నులిపురుగులు ప్రమాదకరమని, వీటివల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. 19 సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ఎక్కువగా ఆడపిల్లలు రక్తహీనతతో బాధపడుతుంటారని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశా లలు, కళాశా లలు, అంగన్వాడీ కేంద్రాలులో చదువుకుంటున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చివరగా సెప్టెంబరు 14న జరిగిన హిందీ దివాస్ వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి పొందిన గోల్డ్ మెడల్ సాధించిన రామును ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టరు సిహెచ్. భావన, ఇన్‌చార్జి డిపిఎం ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర-నూజివీడు : రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తాను ఇచ్చిన హామీని నెర వేర్చారు. మంత్రి పార్థసారథి గత వారం తన పర్యటనలో భాగంగా నూజి వీడు పట్టణంలోని

మడుపల్లి తాతయ్య కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మి కంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా వసతి గృహంలో మినరల్ వాటర్ ప్లాంట్, ప్రహరీ గోడ పాడైందని అధ్యాపకులు, విద్యార్థినులు మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మంత్రి సదరు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే తన సొంత నిధులతో మినరల్ ప్లాంట్ ను, కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేశారు. మంగళవారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను కళాశాల అధ్యాపకులు ప్రారంభించి, విద్యార్థినీలకు విద్యార్థినులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించారు. తమ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, వారం రోజులు కాకుండానే పరిష్కరించిన మంత్రి పార్థసారథికి మడుపల్లి తాతయ్య కళాశాల బాలికల వసతిగృహ విద్యార్థినులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక విద్యా రోహిణి స్కూల్ లో మమత మల్టీస్పెషల్టి హాస్పటల్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబి రాన్ని పోలవరం ఎమ్మెల్యే

చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తూ ప్రపంచ నాయకుడిగా, నిస్వార్థ కర్మయోగిగా గుర్తింపు పొందారని అన్నారు. దూర దృష్టితో కూడిన ఆయన నాయకత్వంలో దేశం శాంతి శ్రేయస్సుతో ప్రపంచ కేంద్రంగా ఉద్భవించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాలను పరిశీలించి రక్తదాత లకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయిబాబు, కరాటం రెడ్డి బాబు, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్, బిజెపి జిల్లా కార్యదర్శి మాలతీ, విక్రమ్ కిషోర్ ,పోలవరం బిజెపి ఇంచార్జ్ కొండేపాటి రామకృష్ణ, జేఎస్పి మండల అధ్యక్షులు మెట్ల బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కలిదిండి: గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ అన్నారు. మంగళవారం రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సంద ర్భంగా ఉచిత వైద్య శిబిరంకు రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు.

ఈ వైద్య శిబిరంలో సుమారు 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబి రంను ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సందర్శించి అభిమానుల సమక్షంలో మోదీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి. సీతారామాంజనేయ చౌదరి, బిజెపి మండల అధ్యక్షులు నంబూరి. విజయ నరసింహ రాజు (బాందు రాజు), చిట్టూరి. రవీంద్ర, కాళ్ల పాలెం బుజ్జి, విజయవాడ స్వర హాస్పిటల్ వైద్యులు, భీమవరం లాస్య, కంటి వైద్యులు పి. రాజేష్ రెడ్డి, జి. లక్ష్మీనారాయణ, వి. స్వరాజ్యం, పి.వి సురేష్ కుమార్, ఎస్వీ కృష్ణ చైతన్య, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ప్రారంభం

విశాలాంధ్ర-భీమవరం: పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు,

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని దేశ ప్రధాని గౌరవ నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. పట్టణ ప్రాంత పేదలకోసం పిఎంఎవై అర్బన్, గ్రామీణ ప్రాంతాలకోసం పిఎంఎవై గ్రామీణ్ పథకాలను ప్రవేశపెట్టారు. లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పిఎంఎవై ప్రారంభ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, హౌసింగ్ ఇన్‌చార్జి పిడి పిచ్చయ్య, మెప్మా, జిల్లా బిజెపి అధ్యక్షులు నార్ని తాతాజీ, బీజేపీ నాయకులు కోమటి రవికుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - పాలకొల్లు : అమరావతి సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మంత్రి నిమ్మల రామా నాయుడు మంగళ వారం స్వయంగా కలిశారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో

డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు, మంత్రి రామానాయుడు విజ్ఞప్తి చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచి నూతన భవన నిర్మాణానికి రూ.12.60 కోట్లు మంజూరైనట్టు వివరించారు.

గృహ నిర్మాణదారులకు ఆవాసయోజన వరం

విశాలాంధ్ర -కలిదిండి: ఇల్లు లేని నిరుపేదలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆవాజయోజన పథకం సొంత ఇంటి కల నెరవేరు తుందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పేట కలిదిండిలో యలవర్తి కృష్ణకుమారి, బుర్ర రమాదేవి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన గృహాలకు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవాజ యోజన పథకం ప్రవేశపెట్టారని దానిని గృహ నిర్మాణ దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, బిజెపి మండల అధ్యక్షులు నంబూరి విజయ నరసింహారాజు, హౌసింగ్ డిఈ వి.వివిఎస్ శేఖర్, ఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవం

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే అనర్థాలను ఏఎన్ఎం రాజ్యలక్ష్మి వివరించారు. కడుపులో నులిపురుగులు ఉంటే రక్తహీనత సోకి పిల్లలలో ఎదుగుదల మందగిస్తుందన్నారు. మల, మూత్ర విసర్జన అనంతరం సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలని సూచించారు. పిల్లలకు మాత్రలు ఇచ్చేటప్పుడు కూడా చేతితో ఇవ్వకూడదని, చెంచా ఉపయోగించాలని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ శంకర ప్రసాద్, భవాని దుర్గ, ఆశా వర్కర్లు జానకి, సునీత పాల్గొన్నారు.

విశ్వకర్మ స్ఫూర్తితో విద్యార్థులను తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - భీమవరం : విశ్వకర్మ స్ఫూర్తితో విద్యార్థులను ఇన్నోవేటివ్ గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు దైవిక వాస్తుశిల్పి, విరాట్ విశ్వకర్మ జయంతి వేడుక ఘనంగా జరిగింది. జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై, భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ విశ్వకర్మ విశ్వసృష్టికర్త అని పేర్కొన్నారు. అత్యంత ప్రాధాన్యత ఉండబట్టే విశ్వకర్మ జయంతిని ప్రభుత్వ పండుగగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. విశ్వకర్మ ముందు చూపుతో భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు.

విద్యార్థులందరిలో భవిష్యత్తు ఆలోచన చేసి పిల్లలను ఇన్నోవేటివ్ గా, సమస్యకు సమాధానంగా తీర్చిదిద్దాలన్నారు. చదువు చదువుగానే కాకుండా నైపుణ్యంగా మల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి,డి ఆర్.ఓ. జె.ఉదయ భాస్కరరావు, జిల్లా విశ్వ బ్రాహ్మిన్ సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ లక్కోజు సత్తిబాబు,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.వి.ఎస్.ఎస్ కె.గణపతి రావు,జిల్లా వైద్య శాఖ అధికారి డి. మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చింతమనేని చొరవతో బాధితులకు భరోసా

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: ఓ వైద్యుడి నిర్లక్ష్యంతో ప్రశ్నార్థకంగా మారిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భరోసా కల్పించారు. దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన చలమాల నాగరాజు కూలి పనులు చేస్తూ జీవిస్తుంటారు. సుమారు 3ఏళ్ళ క్రితం అతని కుమారుడు జగదీష్(12) ప్రమాదంలో గాయపడగా ఏలూరులోని ప్రభ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించారు. సూర్యారావు పేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి మాగంటి వెంకటేశ్వరరావు కుమారుడు పూర్ణ(14)బైక్ ప్రమాదంలో గాయపడగా అతనికి కూడా గతంలో ఇదే ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు. వైద్యం వికటించి బాలురు ఇద్దరూ ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. బాలల భవిష్యత్తు సైతం ప్రశ్నార్థకంగా మారింది.ఆసుపత్రి యాజమాన్యాన్ని తల్లిదండ్రులు ఎన్ని సార్లు సంప్రదించినా నిర్లక్ష్యంగా బదులిచ్చారు.ఈ నేపథ్యంలో ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను బాధిత కుటుంబ సభ్యులు కలిసి తమ దీన స్థితిని విన్నవించారు. బాధితుల కన్నీటి బాధను అర్థం చేసుకున్న

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు బాలుర సమస్యను తెలియచేస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేరుగా రంగంలోకి దిగటంతో ఎట్టకేలకు ఆసుపత్రి యాజమాన్యం బాధితులకు న్యాయం చేయటానికి ముందుకు వచ్చింది. బాధిత చిన్నారులకు నష్టపరిహారంగా చెరొక రూ.5 లక్షలను అందచేస్తూ మొత్తం రూ.10లక్షలను బాధితుల తల్లిదండ్రులకు అందచేశారు. బాలలకు జరిగే మెరుగైన చికిత్స నిమిత్తం కూడా వారికి చెరొక రూ.1లక్ష ఇస్తామని ఆసుపత్రి యాజమాన్యం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెదవేగి మండల అధ్యక్షులు బొప్పన సుధా, క్లస్టర్ ఇన్‌చార్జి కొనకళ్ళ శివమణి గౌడ్, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ,సైదు సత్యనారాయణ సహ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు నులిపురుగుల మాత్రలు

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం రూరల్: పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు నులిపురుగుల టాబ్లెట్స్ వేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భీమడోలు రాజారావు అన్నారు. మంగళవారం పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రవల్లిక చేతులమీదుగా వేయించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఆరు నెలలకు ఒకసారి ఈ టాబ్లెట్స్ వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆకలి పెరిగి వయస్సు రీత్యా ఎత్తు పెరుగుతారన్నారు. హెల్త్ ఆఫీసర్ ప్రవల్లిక మాట్లాడుతూ



నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ విద్యార్థులకు వినియోగించేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు ఈ టాబ్లెట్స్ ఉచితంగా అందిస్తామన్నారు.

విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి దృఢత్వం పెరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు నవరత్నం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డును పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-భీమవరం: భీమవరం ఆర్టీసీ డిపో వెనుక వైపు బైపాస్ రోడ్డును కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మంగళవారం జిల్లా

కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు మరమ్మత్తుల విషయమై భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డికి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామ చంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

జాతీయ ప్రతిజ్ఞ దినోత్సవం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో కుంతలగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ ప్రతిజ్ఞ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రతిజ్ఞ రచించిన

పైడిమర్రి వెంకట సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రాయపూడి వెంకటరమణ మాట్లాడుతూ భారతీయులలో భిన్నత్వంలో ఏకత్వం పెంపొందించడానికి 1962 సెప్టెంబర్ 17న పైడిమర్రి వెంకట సుబ్బారావు ప్రతిజ్ఞ రాయడం జరిగిందన్నారు. బాల, బాలికలలో, ప్రజలలో దేశభక్తి పెరగడానికి ఈ ప్రతిజ్ఞ దోహదం చేసింద న్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : మెరుగైన సమాజంకోసం స్వచ్ఛత పరిశుభ్రత ఆహ్లాదకరమైన పరిసరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు పిలుపునిచ్చారు.

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఈవో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత దేవాలయ ప్రాంగణాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో కోరారు. శ్రీవారి ఉపాలయాలు, దత్తత దేవాలయాల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ నిషేదించాలని టొబాకో ఫ్రీజోన్‌గా దేవాలయాన్ని కలసికట్టుగా కాపాడుకోవాలని ఈవో కోరారు. కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ భాస్కరరావు, ఏఈవోలు లక్ష్మణస్వామి, నటరాజు, వాసు, మెట్టపల్లి దుర్గారావు, డీఈలు రాజు, సూర్యనారాయణ, సూపరింటెండెంట్లు రమణరాజు, గోవాడ సుబ్రమణ్యం, మద్దాల శ్రీను, ఐగ్రీవం, కిషోర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఊరెళితే చుట్టు పక్కల వారికి చెప్పండి : సీఐ

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : ఊరు వెళితే చుట్టూ ప్రక్కల వారికి చెప్పండి అని జగ్గంపేట సీఐ లక్ష్మణరావు సూచించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కిర్లంపూడి మండలం, సోమవరం గ్రామంలో సోమవారం పట్టపగలే జ్యోతుల వీర వెంకట సత్యనారాయణ ఇంట్లో చోరీ జరిగిందని, సత్యనారాయణ, అతని భార్య గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్ళగా ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకొని గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి 40 కాసుల బంగారం, కొంత నగదు అపహరించారన్నారు. వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇంటి నుండి బయటకు వెళితే చుట్టూ ప్రక్కల వారికి తెలియజేయాలన్నారు. ఎక్కువ రోజులు ఊరు వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు. ఇళ్ళకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - ఆలమూరు : విద్యార్థిదశ నుంచే చిన్నారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రావులపాలెం సర్కిల్ రూరల్ సీఐ విద్యాసాగర్ కోరారు. మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక ఎస్సై ఎం అశోక్ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు, నివారణకు అవగాహన సదస్సు నిర్వహించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురైతే తప్పనిసరిగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లైంగిక వేధింపులు చేసిన వారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు ఉన్నాయని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఉన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర - జగ్గం పేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ పై అందరూ అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గీతం యూనివర్సిటీలో పర్యావరణ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మజ్జి కిరణ్మయి రెడ్డి పాల్గొని, ఆన్‌లైన్‌లో ప్రసంగించారు. ఈ ప్రసంగంలో వాతావరణంలో ఓజోన్ పొర ఏర్పడే విధానం, వివిధ రసాయన కారకాల వల్ల ఓజోన్ పొర క్షీణించడం, ఓజోన్ పొరను పరిరక్షించే విధానాలు, మాంట్రియల్ ప్రోటోకాల్ వంటి అంశాలపై విద్యార్థులకు విపు లంగా వివరించారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు మల్లికార్జున శర్మ విద్యా ర్థినీ విద్యార్థులకు ఓజోన్ పరిరక్షణ దినోత్సవంపై ఆన్ లైన్ క్విజ్‌ను నిర్వ హించారు. ఈ క్విజ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఇతర కళాశాలలకు చెందిన సుమారు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు మల్లికార్జున శర్మ, భౌతిక శాస్త్రఅధ్యాపకులు గోపాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛత అందరి బాధ్యత

విశాలాంధ్ర - కొత్తపేట : గ్రామంలో స్వచ్ఛత అందరూ బాధ్యత అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామ పంచాయతీలో జరిగిన స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో బండారు పాల్గొని ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వరరావు, ఎంఈఓ హరిచంద్ర ప్రసాద్, త్సామా బాబు, బండారు బుల్లితాత, చీకట్ల అబ్బు, బండారు వీర బాబు, పప్పుల బుజ్జి, కట్టా శ్రీను, బండారు అబ్బులు, కడలి పార్థసారథి, కోలా రాంబాబు పంచాయితీ పాలకవర్గంమరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : స్వచ్ఛత హి సేవా కార్యక్రమానికి అర్ధం తెలియజేసి ప్రజల్ని భాగస్వామ్యుల్ని చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. స్వచ్ఛత హై సేవా మాసోత్సవాలను మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం నెహ్రూ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటి, ఇంటికి వెళ్ళి ప్రజలకు తెలియజేయాలన్నారు.

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం : స్వచ్ఛత హి సేవా ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే నెహ్రూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను హాజరైన సమావేశానికి కూడా పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పూర్తిగా పాల్గొనలేదని ఎంపీడీవో వసంత కుమార్‌పై ఆగ్రహించారు. ప్రతి ఒక్కరికి సమాచారం పూర్తిగా తెలియజేయాలని ఆయన ఎంపీడీవోకి సూచించారు. అనంతరం పంచాయతీ పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రఘురామ్, టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, అధికారులు పాల్గొన్నారు.

సామర్లకోటలో స్వచ్ఛతా హి సేవ ర్యాలీ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప, కాకినాడ జనసేన ఇంచార్జ్ తుమ్మల రామస్వామి బాబు, సామర్లకోట మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణా కృష్ణమూర్తి, మున్సిపల్ రెండవ వైస్ చైర్మన్ సునీత్రా దేవి, తదితరులు ఆధ్వర్యంలో స్టేషన్ సెంటర్లో వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్టేషన్ సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు రోడ్లు శుభ్రం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్దకు చేరుకున్న ర్యాలీ ర్యాలీలో అధికారులు ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు తదితరులు పాల్గొని గాంధీ గ్రహం వద్ద స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ చేశారు. సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో ఎంపీడీవో డి శ్రీలలిత, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జనసేన ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి బాబు, రైతు సంఘ కార్యదర్శి పాలకుర్తి శ్రీను బాబు, ప్రముఖ పరిశ్రామికవేత్త గుమ్మెళ్ళ రామకృష్ణ,అధికారులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సామర్లకోట రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉసులుమర్రు ప్రాథమిక పాఠశాల్లో ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పెరవలి : పాఠశాల పని దినాల్లో కాంప్లెక్స్ పేరుతో ఉపాధ్యాయులు పాఠశాలను పిల్లలను వదిలి వెళ్ళవలసివస్తుందని ఈ విధానంపై ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయ సంఘాలు అందరూ సమీక్ష చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. వివరాల్లోకి వెళితేతూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేకపోవడంతో స్కూల్లో ఉన్న ఏకైక ఉపాధ్యాయురాలిని వివరాలు అడుగగా ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్‌కు వెళ్లారని సమాధానం ఇచ్చారు. దీనిపై పెరవలి మండల విద్యాశాఖ అధికారి స్వరూపును ఫోన్లో కాంప్లెక్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అసలే కొన్ని స్కూల్లో సింగల్‌ఉపాధ్యాయుడు కొన్ని స్కూల్లో ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటున్నారని, ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నప్పుడు స్కూలు పని దినాల్లో కాంప్లెక్స్‌కు వెళ్లిన నష్టం లేదు కానీ ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నప్పుడు స్కూలు పని దినాల్లో కాంప్లెక్స్ ను నిర్వహించడంపై ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయ సంఘాలు ఆలోచించాలని ఆయన అన్నారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి స్వరూప్ సమాధానం ఇస్తూ కాంప్లెక్స్ అనేది రాష్ట్ర స్థాయి ప్రోగ్రాం అని దాని ప్రకారం వెళ్లారని బదులిచ్చారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించిన తర్వాత మాత్రమే ఆఉపాధ్యాయులు కాంప్లెక్స్‌కు రావాలని మిగతా స్కూళ్లలోని ఉపాధ్యాయులు కాంప్లెక్స్‌కు తప్పనిసరిగా హాజరు అవ్వాలని అన్నారు. ఈవిషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని రవీంద్రనాథ్ అన్నారు.తదుపరి స్కూల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకుని వారికి బాత్రూంలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉసులుమర్రు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి దుర్గేశ్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం జనసేన నాయకులు అభి మానులు మంత్రిదుర్గేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు పిప్పర రవి ఆధ్వర్యంలో పెరవలి దీపిక కన్వెన్షన్‌లో రక్తదాన శిబి రం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పెరవలి ఎస్.ఐపి. అప్పారావు ప్రారంభించారు.జనసైనికులు రక్త దానం చేసి దుర్గేష్ మీద అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో చినబాబు, వీరాస్వామి, శ్రీను, నాగరాజు, చక్రవర్తి, సూర్య నాగేశ్వరరావు, ఏడుకొండలు, మురళీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం పేదలకు లబ్ధి : ఎమ్మెల్యే బలరామకృష్ణ

విశాలాంధ్ర - సీతానగరం: ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం పేదలకు లబ్ధి చేకూరుతుంది అని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మంగళవారం మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే దంపతులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి ఇద్దరూ ముఖ్య అతిధులుగా పాల్గొన్ని ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం ద్వారా నిర్మించిన నూతన గృహ సము దాయాలను ప్రారంభించి ఆయా ఇళ్ళకు సంబంధించిన తాళాలను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇల్లు కల సాకారం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

స్వచ్ఛతా హి సేవ మానవహారం

విశాలాంధ్ర - కొవ్వూరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడంతో మంగళవారం కొవ్వూరు పట్టణంలోని విజయ విహార్ సెంటర్ నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ప్రారంభించి మున్సిపల్ సిబ్బంది వైద్య సిబ్బందితో కలిసి మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుట ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. చెత్తను రోడ్లపై విచ్చలవిడిగా పడవేయకుండా డస్ట్ భిన్నుల వేయడం వలన మున్సిపల్ సిబ్బంది ఆ చెత్తను సేకరించి ఊరికి దూరంగా పడవేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, మున్సిపల్ మేనేజర్ రాధాకృష్ణ శానిటరీ ఇన్స్పెక్టర్ రమణ మున్సిపల్ సిబ్బంది ప్రాథమిక వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

మోదీ నాయకత్వంలో దేశం పురోగతి
-ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - పెదపూడి, అనపర్తి : మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందని ప్రజల కోసం, దేశం కోసం ఆలోచన చేసే మోది నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకొని కాకినాడ రెడ్ క్రాస్‌లో యువ మోర్చా ఆధ్వర్యంలో 41వ వార్డు పార్టీ ఇంచార్జ్ కెవి రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను నేటి నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సత్య నారాయణ, అనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శివరామకృష్ణం రాజు, వెంక టరా మారెడ్డి, దేవదానరెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు వీరేంద్ర పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండలంలోని పలువురు సర్పంచ్‌లు కొనియాడారు. మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 18 గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు అధ్యక్షతన స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కలిగించేందుకు వివిధ గ్రామాల్లో కార్యకర్తలు గోడలపై వ్రాసే ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ డీపీఎం ఇలియాజర్ మాట్లాడుతూ రైతన్నలు క్రమేపి రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడడంతో పాటు, రైతన్నలు అతి తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టి పొందుతారని అన్నారు. వివిధ గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల గోడలపై స్వయంగా తమ కార్యకర్తలే పెయింటింగ్ ద్వారా వ్రాస్తూ ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కలిగిస్తున్నారని అన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర - చాగల్లు : మండలంలోని బ్రాహ్మణగూడెం శివారులో మంగళవారం పేకాట ఆడేవారిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక ఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ మాకు అందిన సమాచారం ప్రకారం రైడ్ చేశామని, పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేసి, 21,810 నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు...

ఆత్రేయపురం : మండలంలోని పులిదిండి గ్రామ శివారులో ఎస్సై రాము, స్టేషన్ సిబ్బందితో పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి రూ.2,200 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాము తెలిపారు.

యోగాసన పోటీల్లో బిఎంఆర్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పిఠాపురం : కాకినాడ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టీయుకె)లో శనివారం జరిగిన డిస్ట్రిక్ట్ యోగాసన పోటీల్లో పిఠాపురానికి చెందిన బాదం మాధవరావు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జి విజయప్రభ రిధమిక్ పెయిర్ గోల్డ్ మెడల్, ఎం సత్యశ్రావణి సిల్వర్ మెడల్, కె పవిత్ర సిల్వర్ మెడల్ అరిస్టిక్ పెయిర్, కె సమంత ఆర్టిస్టిక్ సోలో సిల్వర్ మెడల్ సాధించారు. వీరంతా రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ శ్యాంబాబు, ఎస్ఎంసి చైర్మన్ విజయలక్ష్మి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : దైవిక వాస్తు శిల్పి విశ్వకర్మ పుట్టినరోజును ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డ మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. హిందూ సనాతన ధర్మంలో దివ్య వడ్రంగిగా విశ్వ కర్మ మహోన్నత శిఖరాలు అధిరోహించిన మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ . చిన్న రాముడు, టూరిజం ప్రాంతీయ సంచాలకులు వి. స్వామీ నాయుడు, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎస్ జ్యోతి, డిపిఆర్వో ఐ. కాశయ్య, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ

విశాలాంధ్ర - దేవరపల్లి : గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామం నుండి వరద బాధితుల కోసం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపుమేరకు సేకరించిన బియ్యాన్ని దేవరపల్లి కార్యాలయంలో లక్ష్మీపురం జనసేన పార్టీ గ్రామ నాయకులు పోలుమటి నాని, పోలుమటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో 1100 కేజీలు బియ్యాన్ని దేవరపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో సువర్ణరాజుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం జనసైనికులు పాకా మురారి, దెయ్యాల సతీష్, కొనాల గౌతమ్, పోలుమాటి అంబేద్కర్, పాకా చిన్న, సాత్విక్, మండలం ఉపాధ్యక్షులు చప్పటి శివనాగప్రసాద్ పాల్గొన్నారు.

పల్లంట్ల గ్రామంలో అన్న సమారాధన

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో చెరువు వద్ద కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమం నికి 3000 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మికంగా ముందుకొచ్చి గణపతి నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధన రావు, దేవరపల్లి మండలం మాజీ జెడ్పిటిసి కొయ్యలమూడి సుధారాణి, కురుకూరు సొసైటీ ఏ మాజీఅధ్యక్షులు కూచిపూడి సతీష్, సర్పంచ్ నూతలపాటి వెంకటరమణ, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు కూచిపూడి ప్రసన్న చౌదరి, గద్దె కృష్ణ చైతన్య, వి. నాగు, ఆచంట సురేష్, ఆలపాటి సురేష్, మద్దిపాటి చరణ్, పుప్పాల సురేష్, మద్దిపాటి రాము, బొల్లం వెంకటేశ్వర రావు ,ఆచంట వినీల్, ఆచంట గోపీనాథ్, గారపాటి వంశీ, ఉప్పులూరి చరణ్, ఆర్కే మరియు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రముఖుల భాగస్వామ్యంతో 'చేయూత' సేవ

విశాలాంధ్ర - కాకినాడ : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 12 రకాల సేవలకు ప్రత్యేక కమిటీలను నియమిస్తున్నట్లు చేయూత వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవి తెలిపారు. రోటరీ చేయూత భవన్‌లో జరిగిన సంస్థ కార్యవర్గ సమావేశంలో డాక్టర్ రవి మాట్లాడుతూ ఇటీవల చేయూత సప్తమ వార్షికోత్సవ వేడుకలు అందరు సహకారంతో ఘనంగా నిర్వహించబడిందని, ఇక నుండి ప్రముఖులను భాగస్వామ్యం చేస్తూ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. గత ఆరు సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను సుమారు 8 కోట్ల 60 లక్షల రూపాయలు విలువచేసే సేవా కార్యక్రమాలను సమాజానికి అందించామని ఆయన వివరించారు. 12 విభిన్న అంశాలతో నిర్వ హిస్తున్న సేవా కార్యక్రమాలు మరింతగా పటిష్టంగా సమాజానికి చేరే విధంగా కమిటీలకు చైర్మన్‌లను నియమిస్తున్నట్లు త్వరలో వారందరితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడిస్తామని చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తమ సంస్థకు సుమారు 2500 మంది సభ్యులతో అనేక కార్యక్రమాలను ప్రతి రోజు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల సప్తమ వార్షికోత్సవ వేడుకలలో అద్భుతంగా నృత్య ప్రదర్శన నిర్వహించి అందరినీ మయామరిపించే విధంగా ఆనందింపజేసిన శ్రీసూర్య నృత్య నికేతన్ సంస్థ వ్యవస్థాపకులు ఎమ్ మహాలక్ష్మిని సంస్థ మహిళా కమిటీ చైర్ పర్సన్ సురభి శారద ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేయూత కార్యదర్శి జాతీయ నంది అవార్డు గ్రహీత యంఏ అలీమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

గణేష్‌కు 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం

విశాలాంధ్ర - కొవ్వూరు : వినాయకుడికి 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కొవ్వూరు పట్టణం 23 వ వార్డ్ వాటర్ ట్యాంక్ వద్ద కమిటీ ఆధ్వర్యంలో 20వ వార్షికోత్సవ లక్ష్మీ గణపతి నవరాత్రి వుత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉత్సవాలలో 11వ రోజు మంగళవారం వినాయకునికి 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. వినాయక ఉత్సవాలకు సహకరిస్తున్న భక్తులకు , దాతలకు, వివిధ శాఖల అధికారులకు , పోలీసులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులు ఆవుల వాసు, మురుకొండ శివ, గడదాసు శివ, గూడుపు ప్రసాద్ , అత్తిలి దుర్గేష్ , చిట్టూరి త్రినాధ్ , దావాల మహేష్ , మోదుగ శ్రీను , నాగళ్లపాటి శ్రీనివాస్, మురుకొండ శ్రీను , కొయ్యల భాస్కర్ , సుబ్బారావు, అప్పన్న దాసు, మానికిరెడ్డి హరి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

వరద బాధితులకు ఎస్ఆర్ఎంటీ లిమిటెడ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కాకినాడ : భారీ వర్షాలు, వరదల కారణంగా నిరాశ్రయులైన బాధితుల సహాయార్థం కాకినాడ శ్రీరామదాసు మోటార్ ట్రాన్స్ పోర్ట్ లిమిటెడ్ జేఎండీ కంటిపూడి జయ మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కి రూ.25 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శ్రీరామదాసు మోటార్ ట్రాన్స్ పోర్ట్ లిమిటెడ్ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

రూ.5 లక్షల కాకినాడ లిటరరీ అసోసియేషన్ సాయం

వరద బాధితుల సహాయార్థం కాకినాడ లిటరరీ అసోసియేషన్ (టౌన్ హాల్) సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల రూపాయలు చెక్‌ను కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబుకి అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల సహాయార్థం కాకినాడ టౌన్ హాల్ అసోసియేషన్ సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల రూపాయల నగదును అందజేశారని, టౌన్ హాల్ అసోసియేషన్ ద్వారా కాకినాడ నగరంలో పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గోలి రఘునాథ్, జాయింట్ సెక్రెటరీ వివి సుబ్రహ్మణ్యం, ట్రెజరీ రవిరాజ్, కమిటీ సభ్యులుశేఖర్, నెక్కంటి శ్రీనివాస్, పెద్దిరెడ్డి సతీష్ పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు పెరియార్

విశాలాంధ్ర - ముమ్మిడివరం : పీడిత వర్గాల ప్రజల అణచి వేతకు కారణమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వేతల నుండి విముక్తికి పోరాడిన సామాజిక విప్లవకారుడు పెరియార్ ఈవి రామసామి నాయకర్ అని ప్రజ్ఞా సాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా పుల్లేపు వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో ప్రజ్ఞా సాహితీ ఉపాధ్యక్షుడు శరత్ ఆధ్వర్యంలో మంగళవారం పెరియార్ 145వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుల్లేపు తొలుత అంబేద్కర్, పెరియార్ రామసామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ అడ్వకేట్ వడ్డీ నాగేశ్వరరావు మాట్లాడుతూ రామసామి ప్రజల్లో ఉన్న అజ్ఞానం, మూఢనమ్మకాలు, ఆచార సంప్రదాయాలను పారద్రోలి వారిని చైతన్యం చేసి సమానత్వం కోసం పాటుపడ్డారని, ఈ కార్యక్రమంలో గెల్లా రాజేంద్ర, శ్రీను, ప్రసాద్, శివ పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం : మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హై పక్షోత్సవాలు జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు ఎంపిడిఓ కె రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. సీతానగరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎంపిడిఓ రమేష్ మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెరవలి : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం

కానూరు గ్రామపంచాయతీ పరిధిలో ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బావన, మధు, పూర్ణచందు , జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, రామాంజనేయులు. ఉపసర్పంచ్ నరసింహారావు, కార్యదర్శి రమేష్, సచివాల సిబ్బంది, గ్రామంలో పనిచేస్తున్న ఇతర సిబ్బంది, ప్రజాప్రతినిధులు డ్వాక్రా లీడర్లు, ఉపాధి హామీ సిబ్బంది పాఠశాల విద్యార్థులు కలిసి ప్రజలందరికీ స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగే విధంగా ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు.

ఆత్రేయపురం : ఆత్రేయపురం మండలములో 17 గ్రామాలలో స్వచ్ఛత

ప్రతిజ్ఞలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా బొబ్బర్లంక, ఆత్రేయపురం గ్రామ సర్పంచులు, గెద్దం సుధా, నరల శెట్టి సుబ్బలక్ష్మి, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఇఓ(పిఆర్ మరియు ఆర్డి) డి శ్రీనివాస్ గెద్దం రాజు, నరాలశెట్టి వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు, యు చంద్ర శేఖర్, (గ్రేడ్-5 పంచాయితీ కార్యదర్శులు, షేక్ షమీర్ వల్లీ, వి హనుమ, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమిష్టిగా ముందడుగు వేయవలసిన అవశ్యకత ఉన్నదని, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యాక్రమం ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, విద్యార్థులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లరేవు, పి మల్లవరంలో :

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచాయితీ కార్యదర్శి సూరంపూడి వెంకటరమణ, సచివాలయం కార్యదర్శి పితాని శ్రీరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "స్వచ్ఛత హీ సేవా 2024" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు మరియు విద్యార్థిని, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో యండిఒ అనుపమ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, యంపిటిసి రాంబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ నేతల నాగార్జున, గౌతం, పితాని సత్యవతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అక్టోబర్ రెండవ తేదీ వరకూ చేయవలసిన కార్యక్రమాలు గురించి చర్చించారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని ధూళిపూడి బాబి కోరారు.

పాఠశాలల్లో డీలర్ల పెత్తనంపై ఉపాధ్యాయుల అసహనం

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వ పాఠశాలలో రేషన్ డీలర్ ఉపాధ్యాయులపై కర్ర పెత్తనం చేయడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన కరప నక్కా వారిపేట ప్రాథమిక పాఠశాలలో తన ఆధిపత్యం కోసం పాఠశాలలో ఏ కార్యక్రమమైనా తనకు చెప్పాలని జనసేన నాయకులతో ఉపాధ్యాయులకు ఫోన్ చేయించి వత్తులు తీసుకొస్తున్నారని ఉపాధ్యాయుల ఆందోళన చెందుతున్నారు. జనసేన నాయకులు, ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రేషన్ డీలరుగా పనిచేస్తున్న జెల్లా శివకుమార్ స్కూల్‌పై పెత్తనం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు గుప్పిస్తున్నారు. తాసిల్దార్ డీలర్లకు తమ విధివిధానాలు తెలియజేయవలసి ఉన్నప్పటికీ వారిని గాలికి వదిలేయడంతో ఎక్కడికక్కడ రాజకీయాలు చేస్తూ ప్రభుత్వ అధికారులను రాజకీయాల పేరుతో బ్లాక్మెయిల్ చేయడం మొదలుపెట్టారని గ్రామస్తులు చెబుతున్నారు. ఎలక్షన్‌లో నగదు పంపిణీ నుండి మధ్యాహ్నం భోజనాలు పరిశీలన, పెన్షన్ కంపెనీలు అన్నిట్లో తన అజమాయిషీ చూపిస్తూ కర్ర పెత్తనం చేస్తున్నా దని వాపోతున్నారు. ఇతనిపై తహశీల్దార్ శాఖా పరమైన చర్యలు తీసుకుని రక్షించాలని కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజలందరూ భాగస్వాములు కావాలి : కమిషనర్ భావన

విశాలాంధ్ర - కాకినాడ : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని, కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అది అందరి బాధ్యత అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరిసరా పరిశుభ్రతతోనే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ప్రజలు పారిశుధ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ మంగళవారం నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛతా కీ భాగీధారీ, సంపూర్ణ స్వచ్ఛతా సేవ, స్వచ్ఛతా సివిర్ ఇలా మూడు విభాగాలుగా నిర్వహిస్తున్నామన్నారు. సఫాయి కార్మికుల ఆర్యోగ్యానికి పెద్దపీట వేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించడం, బాగా పనిచేసేవారిని ప్రోత్సహించే కార్యక్రమాలు చేపడతామన్నారు. విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు ఇలా అందరూ భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ టీకే సుధాకర్, ఎస్ఈ సత్యకుమారి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న నాళం కుటుంబ సభ్యులు

రుణపడి ఉంటామని వికలాంగులు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : అద్దె భవనంలో నిర్వహిస్తున్న అమ్మ వికలాంగుల, అనాధల ఆశ్రమ సొసైటీకి రూ. 30 లక్షల వ్యయంతో తమ తండ్రి గారైన నాళం జగ్గారావు, తల్లి చంద్రమతి పేరు మీదుగా నూతన భవనం నిర్మించి భవనానికి సంబంధించిన తాళాలను ఆశ్రమ నిర్వాహకుడు చిట్టిబాబుకు అందజేసి నాళం వారి కుటుంబం సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. రాజమహేంద్రవరం రూరల్ నామవరం, డి బ్లాక్, చాపల మార్కెట్ సమీపంలో గత 8 సంవత్సరాల కాలంగా అమ్మ అంధ, వికలాంగుల అనాధల ఆశ్రమ సొసైటీని ప్రెసిడెంట్ చిట్టి బాబు, వైస్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి, సెక్రెటరీ దుర్గాప్రసాద్‌లు అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. 40 మంది వికలాంగులు ఉండే ఈ ఆశ్రమం ను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిర్వహణ కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యులు నాళం మధుసూదన్, రాఘవరావు, భాస్కరరావు, జగన్మోహన్ రావులు తమ దాతృత్వంతో 30 లక్షల విలువ గల భవనాన్ని నూతనంగా నిర్మించి అనాధ శరణాలయానికి మంగళవారం అప్పగించారు. శరణాలయం నిర్వాహ కుడు చిట్టిబాబు మాట్లాడుతూ అమ్మ అంధ, వికలాంగుల అనాధల ఆశ్రమ సొసైటీని కొన్ని సంవత్సరాలుగా నిర్వాహణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల అద్దె పదివేల రూపాయలు చెల్లించడంతోపాటు మందుల భోజన నివాస వసతి భారంగా మారిందని అన్నారు. రేకుల షెడ్డులో అనాధ శరణాల నిర్వహించడం వలన వర్షాకాలంలో వర్షం నీరు గదుల్లోకి చేరి వికలాంగులు ఇబ్బంది పడే వారిని తెలిపారు. ఈ విషయాన్ని బాదం లక్ష్మి కుమార్ (జై బాబా) ద్వారా తెలుసుకున్న నాళం కుటుంబ సభ్యులు సహృదయంతో రూ.30 లక్షల వ్యయంతో స్థలం కొని ఆ స్థలంలో నూతన భవనం నిర్మించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనాధ శర ణాలయం భవనం దాతలు నాళం వెంకట సుబ్రహ్మణ్యం, నాళం మధుసూదన రావు, రవీంద్ర, రాఘవరావు, భాస్కరరావు, జగన్మోహన్ రావుమాట్లాడారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు చిట్టి బాబు మాట్లాడుతూ నాలం వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

వాగ్దేవి విద్యార్థులకు కరాటే ఓపెన్ చాంపియన్ షిప్



విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలోని స్థానిక శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఆదివారం సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వేదికగా జరిగిన "నేషనల్ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్-2024" పోటీల్లో అద్భుత ప్రతిభను కనబర్చి గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యా ర్థులు పాల్గొన్న ఈ కాంపిటీషన్స్ 4వ తరగతి చదువుతున్న జి విశ్వక్ కృష్ణ సాయి గోల్డ్ మెడల్ , టి మనస్విని, పి ధన్యశ్రీ సిల్వర్ మెడల్స్ సాధిం చారు. మంగళవారం పతకాలు సాధించిన విద్యార్థుల్ని స్కూల్ డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ డా శ్రీష్టి శ్రీరామచంద్ర మూర్తి, హెచ్‌యమ్ పిచ్చిక సుబ్రహ్మణ్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు దేశంశెట్టి సాయిబాబు, ఉపాధ్యాయులు, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నేషనల్ డీవార్మింగ్ డే

విశాలాంధ్ర - చాగల్లు: చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన నేషనల్ డీవార్మింగ్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని, వాటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలన్నారు. అంగన్వాడి, కాలేజీలలో చదువుతున్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఈ మాత్రలు వేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా మాత్రలు వేసి వారితో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డి ఈ ఓ ఈ. నారాయణరావు, తహసీల్దార్ మెరికమ్మ , ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెయ్యేరు కళాశాలలో

కాట్రేనికోన : చెయ్యేరు శ్రీనివాస అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవమును నిర్వహించారు. విద్యార్థులలో నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఒక సంవత్సరం నుండి 19 ఏళ్ళ వయసు వారికీ ఆల్బెండజోల్ మాత్రల్ని 295 విద్యార్థులకు భోజనఅనంతరం తీసుకొనుట ద్వారా నులిపురుగు నివారణతో బాటు భావి భారత పౌరుల్ని ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు ప్రభుత్వము తీసుకొన్న చర్యలు ఉపకరిస్తాయని ప్రతి విద్యార్థి విధిగా మాత్రను స్వీకరించాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస కుమార్, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్, కాట్రేనికోన పీహెచ్సి, సచివాలయం సిబ్బంది కే మమ్ము తల్లి (ఎంఎల్ఎచ్‌పి), ఎం సుమలతా (ఏఎన్ఎం) విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గంపేట : జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ

ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పెద్దాపురం డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ సరితతో పాటు మరికొందరు అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసి దానివల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. మంగళవారం మాత్రలు తీసుకోని వారికి ఈనెల 25న మళ్లీ పంపిణీ చేస్తామని తెలిపారు.

గండేపల్లి, ఆదిత్యలో : మండలం సూరంపాలెం ఆదిత్య యూని

వర్సిటీలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నులి పురుగు నియంత్రణ మాత్రలు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. పిల్లలకు నులి పురుగు నియంత్రణ కోసం తప్పనిసరిగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని వైద్యుల సలహా సూచన మేరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం హెల్త్ ఆఫీసర్స్ డా టి రామ కిషోర్, డా కె దినేష్ కుమార్, డీన్ క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ ప్రొ వి సత్యనారాయణ, అసోసియేట్ డీన్ ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ డా ఏ వానతి, ప్రోగ్రాం కన్వీనర్ డా బిహెచ్‌వి వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి రాంబాబు పాల్గొన్నారు.

అనపర్తి : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక

ఒకటో సచివాలయం పరిధిలోని శ్రీ ద్వారంపూడి బుల్లెమ్మాయి జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్బెండల్ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం, ఎన్‌డిఏ నాయకులు హెల్త్ స్టాఫ్ పాల్గొన్నారు.

తాళ్లరేవు : తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పరిధిలో ఏయన్‌యం వెంకట



లక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు 570 మందికి డీవార్మింగ్ మందులను మండల అభివృద్ధి అధికారి అనుపమ సమక్షంలో వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), హెల్త్ సిబ్బంది అభినవ్, తనీషా, పుష్పా, అనంత, పార్వతి, పంచాయతీ కార్యదర్శి సూరంపూడి రమణ, పితాని శ్రీరాం, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, పంపన రామకృష్ణ, నేతల నాగార్జున, మాష్టారు కుమార్‌శ్రీ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో విరాట్ విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర -ఏలూరు: విరాట్ విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డిలు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థలో కుల వృత్తులు ఎంతో కీలకమైనవన్నారు.సంప్రదాయ కళా నైపుణ్యాలను కలిగిన వారికి ప్రయోజనం కలిగించే విధంగా ముఖ్యంగా బంగారు పనివారు, కమ్మరి పనివారు, నేతన్నలు,తాపీ పనివారు, కుమ్మరి పనివారు ఇలా వివిధ నైపుణ్యాలు కలిగిన కుటుంబాల వారికి విశ్వకర్మ యోజన ద్వారా ప్రభుత్వం సాధికారిత కల్పించేందుకు కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, బిసి కార్పోరేషన్ ఈడీ పుష్పలత, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై సామాజిక స్పృహ ఉండాలి

స్వచ్ఛతాహి సేవలో కలెక్టర్, ఎమ్మెల్యే, నగర మేయర్ వెల్లడి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: ఏలూరు జిల్లా అంతట పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమాల్లో సమిష్టి కార్యాచరణ, పౌరుల్లోభాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించడమే ధ్యేయంగా జిల్లా వాసులు ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం సెంటరు వద్ద మంగళవారం నుండి అక్టోబరు 2వ తేదీ వరకు జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాల సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్, నగరపాలక సంస్థ కమిషనరు ఎ. భానుప్రతాప్, కార్పోరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మన వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతపై సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణాన్ని కాపాడేందుకు పలు కార్యక్రమాలతోపాటు పారిశుధ్య సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నగరమేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరు నగరపాలక సంస్థ 50 డివిజన్లలోను నేటి నుండి అక్టోబరు 2 వరకు 15 రోజుల పాటు స్వచ్ఛ భారత్ దివాస్ గా పాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ సుబ్బారావు, డిఆర్డిఏ పిడి విజయరాజు, పశుసంవర్ధక శాఖ జెడి నెహ్రూబాబు, మైనారిటీస్ సంక్షేమం ఎడి ఎన్.ఎస్. కృపావరం, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యమంతోనే డ్వాక్రా మహిళలకు న్యాయం

- బాధితుల ఖాతాలో సొమ్ములు చెల్లించిన బ్యాంక్ ఆఫ్ బరోడా
- డ్వాక్రా మహిళల హర్షం
- ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ

విశాలాంధ్ర - రాజానగరం : డ్వాక్రా మహిళలకు అండగా నిలపడి తాను చేసిన ఉద్యమంతోనే యర్రంపాలెం డ్వాక్రా మహిళలకు త్వరితగతిన న్యాయం జరిగిందని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని జి.యర్రంపాలెం గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బీసీ పాయింట్ ప్రతినిధి నానిబాబు బ్యాంక్ ఖాతాదారుల చెల్లించిన సొమ్ములు పక్క దారిన పట్టించిన సంగతి పాఠకులకు విదితమే.దీనిపై సమగ్ర సర్ఫ్ డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వి. వి.ఎస్.మూర్తి ఆధ్వర్యంలో సమగ్రా విచారణ చేపట్టిన జిల్లా అధికారులు, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ధర్నాతో బ్యాంక్ అధికారులు స్పందించి నష్టపోయిన ఖాతాదారులైన డ్వాక్రా మహిళలకు న్యాయం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు,ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు సమక్షంలో 67.52 లక్షల రూపాయలు ఖాతాదారులు బ్యాంక్ ఖాతాలో మంగళవారం జమ చేశారు.డ్వాక్రా మహిళలకు 67.52 లక్షల రూపాయలు బ్యాంక్ అధికారులు జమ చేసినట్లు చెప్పారు. మోసంతో కాజేసిన సొమ్ములు తమ ఖాతాల్లోకి జమ కావడంతో డ్వాక్రా మహిళల ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జనసేన కోర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి కృషితోనే తిరిగి డబ్బులు వచ్చాయని డ్వాక్రా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్ఫ్ డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వి. వి.ఎస్.మూర్తి, వెలుగు అధికారులు,బ్యాంక్ అధికారులు, జి.యర్రంపాలెం, పుణ్యక్షేత్రం, భూపాల పట్నం, సంపత్ నగరం, కొండగుంటూరు గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహోన్నత పోరాటయోధుడు సీతారాం ఏచూరి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం : చిన్న వయసులోనే ఉద్యమాల బాట పట్టి దేశంలోనే అగ్ర నాయకునిగా ఎదిగిన ఘనత సీతారాం ఏచూరిదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షతన జరిగిన సభలో కోనాల మాట్లాడుతూ ఏచూరి పార్లమెంటు లోపల ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రభుత్వాలను ప్రశ్నించడమే కాక పార్లమెంటు బయట కూడా ఎన్నో ప్రజా పోరాటాలు చేశారని అన్నారు. గిరిజనులకు అటవీ హక్కుల చట్టాలను తేవడంలో, రూపొందించడంలో ఏచూరి కృషి ఎనలేనిదని కోనాల అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీకి మూడు సార్లు విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన ఘనత సీతారాం ఏచూరికి ఉందన్నారు. ఏచూరి రాజ్యసభ సభ్యులుగా, యూపీఏలో భాగంగా ఉంటూ ఉపాధిహామీ చట్టం, సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు మాట్లాడుతూ పోరాటాన్ని ఊపిరిగా చేసుకొని తుది శ్వాస వరకూ ఉద్యమించిన మహా పోరాట యోధుడు సీతారాం ఏచూరి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మెంటే పార్థసారథి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి. హరికుమార్ రాజు, ఫార్వార్డ్ బ్లాకు జిల్లా కార్యదర్శి లంకా కృష్ణ మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహా మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె ఎన్ వి గోపాలన్, డి.కళ్యాణి, బి.వాసుదేవరావు, చింతకాయల బాబురావు, కేతా గోపాలన్, నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, వైకుంఠ రావు పాల్గొన్నారు.

వరదలు, భారీ వర్షాలు నష్టాలపై బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు బీమా చెల్లింపులు, తిరిగి రుణాలు మంజూరు విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బ్యాంకర్లు, సమన్వయ శాఖల అధికారులతో స్పెషల్ జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహించినట్టు జిల్లా కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా బ్యాంకర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జూలై నెలలో సంభవించిన ఎర్ర కాలువ వరదలు, సెప్టెంబరు నెలలో భారీ వర్షాలు నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో నియోజక వర్గాల పరిధిలో 10 వేల ఎకరాలు ముంపునకు గురయినట్టు తెలిపారు. సెప్టెంబరు నెలలో సంభవించిన వరదలు కారణంగా ఎర్ర కాలువ దిగువ ప్రాంతానికి చెందిన 2,446 ఎకరాలు ముంపుకు గురి అయినట్లు తెలిపారు. ప్రకృతిపరంగా జిల్లాను విపత్తుగా ప్రకటించాలని సమావేశంలో ప్రతిపాదించామన్నారు. క్రాప్ లోన్స్ మంజూరు, బీమా చెల్లింపుల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టరు ప్రశాంతి సూచించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజినల్ అధికారి ఏ. విశ్వేశ్వరరావు, డీసీసీ కన్వీనర్ ఎల్ డి ఎం డివి ప్రసాద్, వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ వి బి రెడ్డి, మత్స్యశాఖ అధికారికే. కృష్ణారావు, పంచాయతీరాజ్ డిఇ రామారెడ్డి, యూనియన్ జిల్లా ప్రాంతీయ అధికారి డి ఆర్ ఎం రావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం అభివృద్ధికి కృషి చేస్తా

- కార్మికులను నిర్లక్ష్యం చేసినందుకే జగన్‌కు ఓటమి
- కార్మికమంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర - అమలాపురం : గత ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమాన్ని నీరుగార్చినందునే కార్మికులంతా సంఘటితంగా కలిసి వైసిపి పార్టీని చిత్తుగా ఓడించి 11 సీట్లు ఇచ్చారని రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసం శెట్టి సుభాష్ విమర్శించారు. మంగళవారం స్థానిక ఎండూరి కన్వెన్షన్లో ధిఅసోసియన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ అధ్యక్షతన జరిగిన మంత్రి సుభాష్, ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసం శెట్టి సుభాష్ వైసిపి నేత జగన్ నుద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2024లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి 2029లో కూడా కార్మికుల అండతో ఘనవిజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి హరీష్ మాధుర్ మాట్లాడుతూ అమలాపురం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆటోనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కోనసీమ రైలు వంటి ప్రాజెక్టు లను తాను పూర్తి చేయిస్తామన్నారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ పట్టణాన్ని అనుసందిస్తూ 7 బ్రిడ్జిలు నిర్మాణానికి ప్రతి పాద నలు సిద్ధం చేశామన్నారు. అమలాపురం మున్సిపాలిటీగా కార్పొరేషన్ స్థాయికి అభివృద్ధి చేయటం తన లక్ష్యం అన్నారు. మంత్రి సుభాష్, ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే ఆనందరావులను ఛాంబర్ అధ్యక్షుడు తాతాజీ, కార్యదర్శి నాగేశ్వరావు, ట్రెజరర్ కరెళ్ల రమేష్ బాబు, జిల్లా బిజెపి అధ్యక్షులు యాల్ల దొరబాబు, కార్యదర్శి మోకా వేంకట సుబ్బరావు, కుప్పాల రామకృష్ణ, శ్రీను, కాళ్ళకూరి బుజ్జి పాల్గొన్నారు.

ఆర్థికలావాదేవీలే కారణం

- హత్యాయత్నం కేసును చేధించిన పోలీసులు
- ఐదుగురు అరెస్టు
- సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్

విశాలాంధ్ర - రాజానగరం : ఆర్థిక లావాదేవిల కారణాలతో తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడంలేదన్న కోపంతో డబ్బులు తీసుకున్న వ్యక్తిని హతమార్చాలని భావించి రాజానగరం పోలీసులకు పట్టుబడ్డారు. దీనికి సంబంధించి మండల కేంద్రమైన రాజానగరంలోనీ పోలీసు స్టేషన్ నందు మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ మాట్లాడుతూ వ్యాపార రీత్యా రాజానగరంలోని ఎస్పీరాజు వెంచర్లో నివాసం ఉంటున్న కర్రి శ్రీనివాస్ అనే వ్యక్తికి రంగంపేట మండలం సుభద్రంపేట గ్రామానికి చెందిన పూసల సుబ్రహ్మణ్యం అను వ్యక్తికి మధ్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. తీసుకున్న డబ్బులు శ్రీనివాస్ ఇవ్వడం లేదని రెండు వారాలు క్రిందట సుబ్రహ్మణ్యం తన అనుచరులతో శ్రీనివాస్ ఇంటికి వెళ్లి దౌర్జన్యం చేశాడన్నారు.దీంతో శ్రీనివాస్ గ్రామ పెద్దలకు చెప్పడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పినట్లు చెప్పారు.శ్రీనివాస్ తీసుకున్న అప్పు తీర్చక పోగా తనపై పోలీసులకు ఫిర్యాదు చేయడం ఎంటి అని భావించిన సుబ్రహ్మణ్యం ,అప్పటి నుండి శ్రీనివాస్ పై మరింత పగ పెంచుకుని హత్యాయత్నానికి ప్రణాళికలు రచించారు. ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు వీరబాబు పాత స్నేహి తుడైన ముమ్మిడి మణి సాయికి ముందుగా రూ.7 వేలు ఇచ్చేలా, మిగతా సొమ్ములు పని పూర్తియ్యేక ఇచ్చే విధంగా హత్య చేసేందుకు ఒప్పందం కుదు ర్చుకున్నారన్నారు.ఈనేపద్యంలోనున్న అభిషేక్, ముమ్మిడి దుర్గాబాబు సహాయంతో సంఘటనకు ముందురోజు రెక్కీ నిర్వహించారు. దీంతో ఈ నెల్ల 12వ తేదీన అర్ధరాత్రి సుమారు 1గంట ప్రాంతంలో శ్రీనివాస్ తన నివాసానికి కారులో వెళ్తుండగా ఇంటికి సమీపంలో ప్రధాన గేటు తీస్తున్న సమయంలో అప్పటికే అక్కడ మాటు వేసిన ఉన్న నిందితులు ఇనుప సమ్మెటతో దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు శ్రీనివాస్ ప్రాణభయంతో పరుగు తీసి తప్పించుకుని పోలీసులకు పిర్యాదు చేశాడన్నారు. ఈమేరకు ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ పి.మనోహర్, హెడ్ కానిస్టేబుల్ కె వి.సత్యనారాయణ, కానిస్టే బుల్ మణికంఠలను ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసి దరాప్తు ముమ్మరం చేశారు. రంగంపేట మండ లం సుభద్రంపేట గ్రామానికి చెందిన పుసల సుబ్ర హ్మణ్యం అనే వ్యక్తితో ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లుగా పోలీసుల ధర్యాప్తులో నిర్ధారించారు.నిందితుడుగా అనుమానించిన పుసల సుబ్రహ్మణ్యం పరారీలో ఉండటంతో అతని కోసం గాలింపు చేపట్టి సాంకే తిక పరిజ్ఞానంతో ఈ నెల 16న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు చెప్పారు. కేసులో పూసల సుబ్రహ్మణ్యం తో పాటుగా కాకినాడ రూరల్ మండలం తిమ్మా పురానికి చెందిన నండూరి వీరబాబు, రేవూరు గ్రామం మణి సాయి,పెదపూడి మండలం రామేశ్వ రానికి చెందిన నున్న అభిషేక్, ముమ్మిడి దుర్గబాబు ను అరెస్టు చేసి కోర్టుకి తరలించామన్నారు.